LV Prasad Eye Institute
So that all may see

డిసెంబర్ 2018

# అనుభవం...

## బాలల నేత్ర సంరక్షణా వారం (నవంబర్ 11-16, 2018) పురస్కరించుకుని ప్రత్యేక సంచిక

### శిశువులకు అందుబాటులో అత్యాధునిక చికిత్సా సౌకర్యాలు



7నెలల వీణాశ్రీ తరచుగా తన కళ్ళను నలుపుతూ ఉండటంవలన నిరంతరంగా నీరు కారుతూ ఉండేది. ఆందోళన చెందిన తల్లిదండ్రులు పాపను ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లాలోని తమ గ్రామం పొందూరులో ఉన్న విజన్ సెంటర్‌కు తీసుకునివెళ్ళారు. కేంద్రంలోని విజన్ టెక్నీషియన్లు కిషోర్ మరియు నిర్మల వారి భయాలను పోగొట్టి, విశాఖపట్టణంలోని ఎల్విపిఇఐ తృతీయశ్రేణి కేంద్రానికి వెళ్ళమని సలహా ఇచ్చారు. వీణాశ్రీ కంటి ఇన్‌ఫెక్షన్‌కు డా సయాలి సానే చికిత్స చేసారు. "ఇన్‌ఫెక్షన్ తేలికపాటిగా ఉన్నది. కానీ, సమయానికి చికిత్స చేయకపోతే ఇది తీవ్రమైన దృష్టి సమస్యలకు దారితీసి ఉండేది. ఇంత చిన్నపిల్లలకు వివరమైన కంటి విశ్లేషణ చేయడం సాధారణంగా కష్టం. ఎందుకంటే వారు పరీక్ష సమయంలో సహకరించరు. కానీ, ఇక్కడ ఎల్విపిఇఐలో మావద్ద ఆధునికమైన అనెస్థీషియా సేవలు అందుబాటులో ఉన్నాయి. వీణాశ్రీ అంత చిన్నపిల్లలకుకూడా సాధారణ అనెస్థీషియా ఇచ్చి పరీక్ష చేయగలుగుతారు. విజయవంతంగా చికిత్స చేయగలుగుతారు" అన్నారు డా సానే. ఇటువంటి నాణ్యమైన సేవలు తమ గ్రామానికి దగ్గరలో, చవకగా అందుబాటులో ఉన్నందుకు, దానికోసం వారు ఎక్కువ దూరం వెళ్ళనవసరంలేనందుకు వీణాశ్రీ తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారు.

### మెల్లకన్ను మీ బిడ్డకు ఒక కళంకం కానీయకండి



ఆరేళ్ళ మయూఖ్ ముఖర్జీకి మెల్లకన్ను ఉన్నది. అది బాబు ముఖ సౌందర్యాన్ని తక్కువచేసి ఇతరుల హేళనకు గురిచేయడమేకాక, అతని దృష్టిని అడ్డుకున్నది. పశ్చిమ బెంగాల్ మదనపూర్‌లో చికిత్సా సౌకర్యాలు సరిగ్గా లేకపోవడంవలన అతని తల్లిదండ్రులు ఎల్విపిఇఐ భువనేశ్వర్ ప్రాంగణానికి తీసుకుని వచ్చారు. అక్కడ డా వివేక్ వార్కాడ్ బాబు రెండు కళ్ళకూ మెల్లకంటి శస్త్రచికిత్సలు చేసారు. “మెల్లకన్ను పోవడంతో మా బాబు ఇప్పుడు చాలా మెరుగ్గా కనిపిస్తున్నాడు. స్కూలులో అతని ప్రదర్శనకూడా మెరుగయ్యింది” అన్నారు అతని తండ్రి. “కొన్నిసార్లు తల్లిదండ్రులు పిల్లల కంటి విశ్లేషణ వారికి 6-7 సంవత్సరాల వయస్సువరకూ అవసరం లేదు, చేయలేరు అని భావిస్తారు. కానీ ఇది ఒక అపోహ. పిల్లలకు ఏ వయస్సులోనైనా మెల్లకన్ను రావచ్చు. మేము శస్త్రచికిత్స చేసినవారిలో అందరికన్నా చిన్నవాడి వయస్సు కేవలం 1 రోజు. త్వరితంగా గుర్తించడం మరియు సమయోచిత చికిత్స మీ బిడ్డ దృష్టిని రక్షించడానికి చాలా ముఖ్యం,” అంటారు డా వార్కాడ్.




శస్త్రచికిత్స తరువాత తన కుటుంబంతో మయూఖ్

మాకు మద్దతునివ్వండి




మీ విరాళం ప్రతి 100లో 95 పేదలకు సేవలనందించడానికి నేరుగా ఉపయోగించబడుతుంది.